

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అక్కినేని, సినారె, డి.కె.అరుణ, సుబ్బరామిరెడ్డి, ఆర్.వి.రమణమూర్తి తదితరులు





కళాకారిణుల నృత్య ప్రదర్శనలు

# అంతర్జాతీయ వేదికలపైకి తెలుగు సంస్కృతి

## మంత్రి డి.కె.అరుణ అభిలాష

**రవీంద్రభారతి:** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళల్ని అంతర్జాతీయ వేదికలపైకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరగాలని సమాచార శాఖ మంత్రి డి.కె.అరుణ అభిలషించారు. టి.సుబ్బరామిరెడ్డి-లలితకళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే సంగీత నృత్య కళాకదంబం 'నెలనెలా సాంస్కృతిక పరిమళాలు' ప్రారంభోత్సవ సభ ఆదివారం రాత్రి రవీంద్రభారతిలో వైభవోపేతంగా జరిగింది. ముఖ్యఅతిథి డి.కె.అరుణ ప్రసంగిస్తూ టీఎస్సార్ లలితకళాపరిషత్ పేరిట రాష్ట్రవ్యాప్త సాంస్కృతిక ప్రదర్శనశాలల ఏర్పాటు ఆలోచన ఎంతో ప్రశంసనీయమన్నారు. కార్యక్రమ ప్రారంభకులు అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'నాకు భగవంతుడంటే నమ్మకం లేదు. కానీ వృత్తిని దైవంగా నమ్ముతాను. కళల్ని ఆస్వాదిస్తాన'ని తన మనసులోని మాటల్ని ఆవిష్కరించారు. సుబ్బరామిరెడ్డిలోని దాతృత్వ గుణం లలితకళల వికాసానికి దోహదం చేస్తోందని సినారే అన్నారు. సాంస్కృతిక మండలి ఛైర్మన్ ఆర్వీ రమణమూర్తి 'మనిషికి, మనసుకు ఆహ్లాదాన్ని పంచేవి కళలు' అని అభివర్ణించారు. నాట్య గురువులు వి.ఎస్.రామమూర్తి, మంజుల రామస్వామిల శిష్యులు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.